# ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో..

# 50ఏండ్ల కిందటి తిప్పలు

- రాగిడి గెలుపుతోనే.. మల్కాజిగిరి జిల్లా సస్యశ్యామలం
- జవహర్‌నగర్‌లో రోడ్‌షోలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి
- బీఆర్‌ఎస్ గెలుపు తథ్యం
- కాప్రాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారం
- బూత్‌ల వారీగా శ్రేణుల ప్రచారం



హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్





ఓటరును ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, ఉప్పరి విజయ్



రోడ్‌షోలో జనసంద్రంగా మారిన జవహర్‌నగర్ కార్పొరేషన్



జవహర్‌నగర్‌లో జరిగిన రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడి, చిత్రంలో కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ కావ్య



కాప్రాడివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శ్రేణులు

జవహర్‌నగర్, మే 8 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ వచ్చినంక కరువు తెచ్చిందని.. 5నెలల్లోనే ప్రజలు 50 ఏండ్ల కిందటి తిప్పలు పడుతున్నారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుందని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షోలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులను రాజు చేస్తే, కాంగ్రెస్ రైతులను అరిగోస పెడుతూ పంటలు ఎండిపోయే స్థితికి తెచ్చిందని అన్నారు. రైతులను గోసపెట్టిన ఏ ప్రభుత్వం పొడుగెల్లలేదని అన్నారు. రైతులు మళ్లీ సావుకారులను ఆశ్రయించాల్సిన దుస్థితి తీసుకువచ్చారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, మేక లలితా యాదవ్, సతీష్‌కుమార్, సంగీతారాజశేఖర్, రాంచందర్, జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, సుధాకర్‌చారి, బాల్‌రాజ్, సిద్దులుయాదవ్, నర్సింహ యాదవ్, ప్రసాద్‌గౌడ్, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

- **కాప్రా:** మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా సాయిబాబా నగర్ బూత్‌నంబర్ 35,36,37ల పరిధిలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను కారు గుర్తుకు ఓటేసి రాగిడిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసిందేమీలేదని విమర్శించారు. బూతుల వారీగా జరుగుతున్న ప్రచారంలో ప్రజలను కలిసి ఈవీఎంలో ఉన్న కారు గుర్తుపై ఎలా ఓటేయాలో అవగాహన కలిగించాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులునవీన్‌గౌడ్, వెంకటేష్, కొండల్‌గౌడ్, చందు, ఎండీగౌస్, రఫీక్, దామోదర్, సుజాత, దేవి తదితరులు పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ, మే 8:** పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా స్థానిక క్రిస్టియన్ మైనార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ నూతన అధ్యక్షుడిగా జంగం లారెన్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రచార సరళిపై కేటీఆర్ ఆరా



సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మధ్యాహ్న భోజనం చేస్తూ ప్రచారంపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి కేటీఆర్

కాప్రా, మే 8: కాప్రా సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు బుధవారం మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచార సరళిని ఆయన ఎమ్మెల్యేలు, సీనియర్ పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనారు.

శామీర్‌పేట గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు భూమిరెడ్డి, వెంకటేశ్, కుమార్, వెంకటేశ్, తదితరులు.





చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కొండల్‌రెడ్డి



ఉప్పల్‌లో ప్రచారం చేస్తున్న యూత్ అధ్యక్షుడు ఐలేష్




అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి



శామీర్‌పేట మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



ప్రచారం చేస్తున్న నాయకుడు మహేశ్‌గౌడ్ తదితరులు




జమ్మిగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు



దమ్మాయిగూడలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



కీసరలో ప్రచారం చేస్తున్న మండల ఎన్నికల ఇన్‌చార్జి సునీత



దమ్మాయిగూడ 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న రేణుక జగన్మోహన్ రెడ్డి, యాదిరెడ్డి

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి



ఏఎస్‌రావునగర్ డివిజన్ సుబ్రహ్మణ్యనగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**చర్లపల్లి, మే 8:** నియోజకవర్గ పరిధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యనగర్‌లో వర్షంతో తలెత్తిన డ్రైనేజీ సమస్యను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నాలాలను అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, అకాల వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా విరిగిన విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, నాయకులు రాజిరెడ్డి, రహీం, సాయిరెడ్డి,కాలనీవాసులుపాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌ను వీడేదిలేదు...



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్ రెడ్డి తదితరులు

**నేరేడ్‌మెట్, మే 8:** బీఆర్‌ఎస్ పార్టీని వీడేదిలేదని, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి భర్త ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ జీకే కాలనీలోని సరస్వతి ఫంక్షన్‌హాల్లో బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కే.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్తున్నట్లు వస్తున్న పుకార్లు సరికాదని, నాపై కక్షతో కొందరు అలాంటి పుకార్లకు పూనుకున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ కుటుంబమంతా ఒక్కటేనని ఇదే అదునుగా ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు పార్టీ మారుతున్నట్లు పుకార్లు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు. దీన్ని ప్రజలు, కార్యకర్తలు నమ్మెవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో డివిజన్‌ను అభివృద్ధి చేసుకుంటున్నామని ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిరాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కరంచంద్, అంజయ్య, హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, రమేష్, జీకే శంకర్ రావు, శోభ, హారతి , మాధవి, కిరన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించడమే కార్మిక వర్గ తక్షణ కర్తవ్యం





మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు, ఐలా చైర్మన్ రోషిరెడ్డి తదితరులు

**చర్లపల్లి, మే 8:** కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీని ఓడించడమే కార్మిక వర్గ తక్షణ కర్తవ్యం అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐఏ భవనంలో మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలు కార్మిక వర్గ కర్తవ్యం అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికులు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఐలా చైర్మన్ రోషిరెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీనివాసులు ప్రసగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్‌రావు, వెంకటేశ్, శ్రీనివాస్, నర్సింహ, ఆదాం, పాషా, సంతోష్, గణేశ్, ఆర్.శ్రీనివాస్, శ్రీనివాస్‌లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌పై కీసర పీఎస్‌లో ఫిర్యాదు

**కీసర, మే 8:** కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ హిందువుల ఆరాధ్యదైవం శ్రీ సీతారాములపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్‌పై కీసర సీఐ వెంకటయ్యకు జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలందరు కలిసి ఫిర్యాదు చేశారు.

## ఓఆర్‌ఆర్‌పై తప్పిన ప్రమాదం

**కీసర, మే 8:** కీసర ఔటర్‌రింగ్ రోడ్డుపై పెను ప్రమాదం తప్పింది. పోలీసుల కథనం ప్రకారం.ఘట్‌కేసర్ నుంచి కీసర వైపు వెళ్తున్న డీసీఎం వాహన డ్రైవర్ నిర్లక్ష్యంతో కీసర ఔటర్‌రింగ్‌రోడ్డుపై డీవైడర్‌ను ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వాహనాన్ని తీశారు.

## యువకుడు అదృశ్యం



సునీల్ రాథోడ్ (ఫైల్)

**నేరేడ్‌మెట్, మే 8:** ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్ జేజేనగర్ వాటర్‌ట్యాంక్ సమీపంలో నివాసం ఉంటున్న సునీల్ రాథోడ్ (29) సైనిక్‌పురి పోస్టాఫీస్‌లో కాంట్రాక్టు బేస్‌గా పనిచేసుకుంటూ జీవనోపాధిపొందుతున్నాడు. గత నెల2న ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి ఈ రోజు వరకు తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛ్‌ఆఫ్ అని వస్తుంది. ఆయన ఆచూకీ కోసం వెతికినా లాభం లేదు. బుధవారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## దాడి ఘటనలో పలువురి కేసు నమోదు

**మేడ్చల్, మే 8:** దాడి ఘటనలో పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మురళీధర్ కథనం ప్రకారం...మెదక్ జిల్లా వీరారెడ్డిపల్లికి చెందిన పట్నం రాజుకు మైసిరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 6/2 6/3లోని వంశపారంపర్యంగా 4 ఎకరాల 20 గుంటల భూమి వచ్చింది. ఆ భూమిలో ఈ నెల 6న రాజు తన తమ్ముడి భాస్కర్‌తో కలిసి పని చేస్తుండగా కాళ్లకల్, ఎల్లంపేట, మైసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన తీగల కృష్ణ, శేఖర్, తలారి రాజు, తొంటి ఎల్లయ్య, అల్లి సత్తయ్య, తీగల నర్సింహ , దమ్మని సాయి, తీగల నర్సింహ, అర్కెల్లి సత్యనారాయణ, భిక్షపతి, శంకరయ్య, కోరుపతి నవనీత, తీగల అనుసూయ, తొంట లక్ష్మి, తీగల లక్ష్మి, వారి అనుచరులు 3 కార్లు, బైకులపై వచ్చి, కట్టెలు, గడ్డపారలు, కత్తులుతో దాడి చేశారు. భూమిని కబ్జా చేసి, వాహనాలను నిలిపివేశారు. ఈ దాడి వెనుక తీగల కృష్ణ అల్లుడు ఎల్లంపేట గ్రామానికి చెందిన కోరుపతి రామకృష్ణతో పాటు మరో ఇద్దరు ఉన్నారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ అనంతరం సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. వారిలో తీగల కృష్ణ, తీగల శేఖర్, తలారి రాజులను అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు కోర్టులో హాజరుపర్చినట్టు తెలిపారు. మిగితా వారు పరారీలో ఉన్నారని, వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**మేడ్చల్, మే 8:** ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం...ఈ నెల 2న మేడ్చల్‌లో గుర్తు తెలియని మహిళ(35) 44వ నంబర్ జాతీయ రహదారిని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దాటుతుండగా ప్రమాదానికి గురై, గాయపడింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 5వ తేదీన మృతి చెందింది. ఆచూకీ తెల్సిన మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్,మే 8 మేడ్చల్ పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో 35 ఏళ్లలోపు ఉన్న వ్యక్తి మృతదేహం చెరువులో తేలియాడంతో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి, ఆస్పత్రికి తరలించారు.

కాగా ఆచూకీ తెలిసిన వారు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## వ్యక్తి అదృశ్యం

**జవహర్‌నగర్, మే 8:** ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ శ్రీరామ్‌నగర్‌కాలనీలో ఆకుల సరిత, భర్త డేవిడ్, కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. ఈ నెల 1న డేవిడ్(50) గుట్కా కొనుక్కొవడానికి అని ఇంటి నుంచి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో డేవిడ్ ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. అతనికి మతి స్థిమితం లేదని, మద్యం తాగే అలవాటు ఉందని, గతంలో కూడా బయటకు వెళ్ళి తిరిగి వచ్చాడని తెలిపారు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



డేవిడ్(ఫైల్)